

ప్రజాస్వామ్యంలో నీకున్న ఆయుధం, ఒక్క ఓటు మాత్రమే.
- మహాత్మా గాంధీ

# జనస్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 సంచిక : 32 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 28-02-2021 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


# పంచాయితీ ఎన్నికల్లో " జనసేన పార్టీ " విజయ కేతనం



సర్పంచులు - 1209
ఉప సర్పంచులు - 1576
వార్డులు - 4456

రాష్ట్రం మొత్తం మీద 27 శాతం ఓట్లు

న్యూస్ ( జనస్వరం ) : పంచాయితీ ఎన్నికలు ఏ రాజకీయ పార్టీకైనా చాలా కీలకమైనవి. గ్రామ స్వరాజ్యం, గ్రామీణాభివృద్ధి, పల్లెలే దేశానికీ పట్టుగొమ్మలు ఇలాంటి మాటలు మనం చిన్నప్పటి నుంచి వింటున్నాం అయితే నాయకులు చెప్పిన మాటలకు వాస్తవాలకు చాలా దూరం ఉంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో సముద్ర స్నానం చేసి పోరాటయాత్ర ప్రారంభించాను. అలాగే తిత్లీ తుపాన్ సమయంలో శ్రీకాకుళం జిల్లాలో మారుమూల పల్లెల్లో పర్యటించాను. పంచాయతీల పరిస్థితులను స్వయంగా వీక్షించాను. తుపాన్ షెల్టర్లలో కనీస వసతులు కూడా లేవు నాయకులు చెప్పే మాటలకు క్షేత్రస్థాయిలో వాస్తవాలకు పొంతనే లేదు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధికి భయపడి ప్రజలు వలసలు వెళ్లిపోవడం, విజయనగరం జిల్లా పెదపెంకి గ్రామంలో బోదకాలుతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు కానీ, పంచాయతీ వ్యవస్థ కానీ సవ్యంగా పనిచేస్తుందా? అనిపించింది. ఒక వైపు కేంద్రం నుంచి పంచాయతీలకు నిధులొస్తున్నాయని చెబుతున్నారు. అయితే ఆ నిధులు ( మిగతా 5 లో )

# పీఠం కదులుతుందన్న భయంతోనే జనసేనపై దాడులు

* ప్రత్యర్థులను హింసించడమే వాళ్ల డి.ఎన్.ఎ.
* ఆయనో ఆకురౌడీ, బ్యాంకులను దోచేసే వ్యక్తి
* పిచ్చి కుక్కలు కరుస్తాయి



న్యూస్ ( జనస్వరం ) : పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం చూసి ఓర్వలేక చాలా మంది వైసీపీ నాయకులు అనేక నియోజకవర్గాల్లో దాడులకు పాల్పడుతున్నారు. దాంట్లో భాగంగానే నిన్న భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో దాడులు జరిగాయి. మత్స్యపురి పంచాయతీకి జరిగిన ఎన్నికల్లో దళిత మహిళైన శ్రీమతి కారేపల్లి శాంతిప్రియ గారు సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారి గౌరవార్థం ఆయన విగ్రహానికి పూలదండ వేసి దిగుతుంటే... ఆ పూల దండని వైసీపీ కార్యకర్తలు చించేసి, దుర్భాషలాడి ఆమెను అక్కడ నుంచి పంపించేశారు. ఒక దళిత మహిళ మీద, అది కూడా ఆవిడ ఉంటున్న ప్రాంతంలోనే ఈ సంఘటన జరిగింది. అంతటితో ఆగకుండా సర్పంచ్ శ్రీమతి శాంతిప్రియ ఇంటితోపాటు మత్స్యకారుల కులానికి చెందిన 5వ వార్డు మెంబర్ శ్రీమతి చింతా అనంతలక్ష్మి గారి ఇంటిపైన, ఇతర వార్డు మెంబర్ల ఇళ్లపై దాడులు చేశారు. బయట ఉన్న కార్లను బద్దలకొట్టి, జనసైనికుల బైక్ లను ధ్వంసం చేయడం బాధ కలిగిస్తోంది.

వైసీపీ నాయకుల డి.ఎన్.ఎ. ఎలా ఉందంటే... 151 మంది ఎమ్మెల్యేలు ప్రజలకు సేవ చేయాల్సింది పోయి వేరే పార్టీల ప్రత్యర్థులను హింసించే పనిలో ఉన్నారు. వాళ్లు తప్ప ఎవరూ గెలవకూడదు. ప్రజాసేవ వాళ్లు చేయరు. ఎదుట వారిని చేయనివ్వరు. పరిస్థితి అలా ఉంది కాబట్టే ఇవాళ జనసేనను మత్స్యపురిలో సంపూర్ణంగా గెలిపించారు. 14 వార్డులకుగాను 12 వార్డులను గెలిపించారు. ఒక దళిత మహిళా సర్పంచ్ వెళ్లి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలదండ వేస్తుంటే ఆవిడ మీద దాడి చేయడం ఆవేదన కలిగించే అంశం. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ( మిగతా 5 లో )

# తీర గ్రామాల సమస్యలపై పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు విస్తృత పర్యటన



పిఠాపురం ( జనస్వరం ) : నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు యు. కొత్తపల్లి మండలంలో ఉప్పాడ కొత్తపట్నం గ్రామానికి వెళ్లి అక్కడ అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలతో మాట్లాడడం జరిగింది. ఆ గ్రామస్తులు మాట్లాడుతూ ఏ తుఫాను వచ్చినా సముద్రంలో నీరు ఇళ్లలోకి వస్తుందని తుఫాన్ సమయంలో రాజకీయ నాయకులు వస్తారు చూసి వెళ్లి పోతారు తర్వాత మమ్మల్ని పట్టించుకోరు అని ఆవేదన చెందారు. కనీసం కొన్ని సంవత్సరాల నుంచి నివసిస్తున్నా వాళ్ల ఇళ్లకు పట్టాలు కూడా ఇప్పటికి రాలేదని ఏ నాయకులు వచ్చిన ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఎన్నికల ముందు వచ్చి తెలుసుకుంటారు కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ల సమస్యలు పట్టించుకోరని గ్రామస్తులు తెలియజేశారు. అంతేకాకుండా ఆ గ్రామం తో పాటు పక్క గ్రామాల్లో కూడా స్మశాన వాటిక లేక రోడ్డు పక్కనే ఉన్న స్థలం నీ స్మశాన వాటిక వాడుకుంటున్నాం అని అన్నారు. కనీసం మాకు ఎటువంటి సమస్యను కూడా తీర్చలేని ఈ విధంగా నాయకులు ఉన్నారని గ్రామస్తులు తెలియపరిచారు. మాకినీడి శేషుకుమారి గారు ఆ సమస్యను త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేద్దాం ఎక్కడ సమస్య ఉంటే అక్కడ జనసేన ఉంటుంది అలాగే నియోజకవర్గం లో ఎక్కడ సమస్య ఉన్నా ముందు మీ ఆడపడుచులా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, దొడ్డి దుర్గాప్రసాద్, తోలేటి శిరీష, mptc అభ్యర్థి నాగ గౌరీ లక్ష్మి, అమ్మాజీ, మణికంఠ, బొలిశెట్టి వెంకటలక్ష్మి, సూరాడ శ్రీను, జోతుల సందీప్, సురేంద్ర, దుర్గ, ప్రసాద్ తదితర జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ తో బాధపడుతున్న జనసైనికుడు జోగిందర్ కు బొలిశెట్టి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా రూ. 83,000 ఆర్థిక సహాయం



తాడేపల్లి గూడెం ( జనస్వరం ) : టీం సైనిక లీడర్ అమీర్ ఖాన్ (రియాద్ జనసేన NRI టీమ్, సౌదీ అరేబియా), మారిసెట్టి అజయ్ బాబు ( మారిసెట్టి అజయ్ బాబు యువసేన) ల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ పేషంట్ జోగిందర్ గారికి చికిత్స నిమిత్తం రూ. 83,000/- శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి చేతుల మీదగా టీమ్ సైనిక INDO -NRIS ఆర్గనైజేషన్ లోగో లాంచ్ సందర్భంగా ఇవ్వడం జరిగింది. తాడేపల్లిగూడెం, ధన రెసిడెన్సీలో జరిపిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యపురిలో వైసీపీ దాడిని ఖండిస్తున్నాం : రైల్వే కోడూరు జనసేన నాయకులు



రైల్వే కోడూరు ( జనస్వరం ) : భీమవరం నియోజకవర్గ పరిధిలోని మత్స్యపురి గ్రామ మహిళా దళిత సర్పంచి మరియు వార్డ్ నెంబర్ లపై వైకాపా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గారి దాడి ఘటన రైల్వే కోడూర్ జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నా మని జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు పేర్కొన్నారు. ఈ దాడి ఘటనకు కారణమైన వైకాపా పార్టీనేతలను, గూండాలను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో దాడులు ప్రతి దాడులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ విభాగం అధిపతిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎదల అనంత కాయలు, ఉయ్యాల మధులత, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ — హిందూస్తాన్ జింక్ అనుభవం ఏం చెప్తోంది ?



ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. ఇది ఆంధ్రుల ఆత్మగౌరవ సమస్యగా మారింది. ఎంతోమంది ఉద్యోగుల, కార్మికుల భవిషత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వ వాదనేమో, ఉక్కు కర్మాగారం నష్టాల్లో ఉంది అని, ప్రభుత్వానికి భారంగా మారుతుంది అని అంటున్నారు. కానీ ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి సాధించిన ఈ ఉక్కు కర్మాగారాన్ని వదులుకోవడానికి విశాఖ వాసులు అంత సిద్ధంగా లేరు అనేది మాత్రం వాస్తవం. కానీ చాలామంది బీజేపీ నాయకులు విశాఖ ఉక్కు కర్మాగారం విశాఖ లోనే ఉంటుంది, ఎక్కడికి పోదు అని సర్దిచెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వారి మాటల్లో నిజానిజాలు తెలుసుకునే ముందు, ఒక రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లి, కొన్ని విషయాలు తెలుసుకుందాం.

సుమారు రెండు దశాబ్దాల క్రితం, అంటే 2002 సంవత్సరంలో అప్పటి వాజపేయి ప్రభుత్వం, విశాఖపట్నంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందూస్తాన్ జింక్ కర్మాగారాన్ని ప్రైవేటీకరించడానికి నిర్ణయం తీసుకున్నారు. అప్పటి నుంచి కొంచం కొంచంగా ప్రభుత్వ వాటా ఆ సంస్థలో తగ్గించుకుంటూ వస్తున్నారు. చాలా మంది కార్మిక సంఘాలు ప్రతిఘటించినా లాభం లేకుండా పోయింది. Sterlite (ఇప్పుడు వేదాంత) గ్రూప్ హిందూస్తాన్ జింక్ సంస్థను చేజిక్కించుకున్నారు. ఆ సమయంలో మన రాజకీయ నాయకులు చేసిన వాగ్దానాలు, వాటి పర్యవసానాలు తెలుసుకుంటే, ఇప్పుడు ఈ స్టీల్ ప్లాంట్ విషయంలో ఈ ఆందోళన ఎందుకో అర్థం అవుతుంది. అప్పుడు చెప్పిన మొదటి మాట, ఈ కర్మాగారం ఎక్కడికి వెళ్ళదు, విశాఖ లోనే ఉంటుంది అని. కానీ, కొద్దికొద్దిగా ఉత్పత్తి తగ్గించుకుంటూ, సంస్థను విశాఖకు దూరం చేసింది వేదాంత యాజమాన్యం. అందుకు కారణం లేకపోలేదు. ప్రైవేట్ సంస్థలు ఎప్పుడూ లాభార్జన మీదే దృష్టి పెడతాయి. వాళ్ళకి కార్మికుల వ్యధలు, ప్రజల మనోభావాలు అనవసరం. అప్పుడు సంస్థకు కావలసిన గనులన్నీ రాజస్థాన్ ప్రాంతంలో ఉన్నందున, అక్కడే ఇంకా విస్తరణ పనులు చేపట్టారు.

విశాఖ దగ్గర్లో గనులు లేవు కాబట్టి ఇక్కడ ప్లాంట్ నడపడం అనవసరం అనే నిర్ణయానికి వచ్చేసారు. అప్పుడు వేదాంత యాజమాన్యానికి ఈ ప్రభుత్వ ఉద్యోగులు భారంగా కనిపించారు. అప్పట్లో విశాఖపట్నం ప్లాంట్లో ఉన్నది 1500 – 2000 (సుమారుగా) మంది ఉద్యోగులే. అయినా వారి సంక్షేమం కోసం చేసిన ఆలోచనలు శూన్యం. సంస్థ మంచి లాభాల్లో కొనసాగుతున్నా కూడా, వారికి ఉద్యోగ విరమణ తర్వాత వచ్చే ఏ లాభాలు కలిగించలేదు. చాలా మంది ఉద్యోగులను బలవంతంగా VRS (స్వచ్ఛంద పదవీ విరమణ) చేసేలా ఒత్తిడి చేశారు. VRS తీసుకోకపోతే రాజస్థాన్ కు బదిలీ చేసేయాలని నిర్ణయం తీసుకున్నారు. 20 – 25 ఏళ్ళుగా విశాఖపట్నంలో స్థిరపడి, ఇక్కడ పిల్లల్ని చదివించుకుంటున్న చాలా మంది ఉద్యోగులు అలా రాజస్థాన్ వెళ్లలేకపోయారు. చేసేది లేక, కొంతమంది ఉద్యోగాలను వదులుకున్నారు. అలా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకి, ఇప్పుడు పెన్షన్లు కూడా లేవు. ఉద్యోగుల పిల్లలకోసం నిర్మించిన జింక్ స్కూలును కూడా ప్రైవేట్ కు అప్పచెప్పారు వేదాంత యాజమాన్యం. విశాఖపట్నంలో అప్పుడు జింక్ లో పని చేసిన ఉద్యోగుల్ని కదిలిస్తే, ఇలాంటి వ్యధలు ఇంకా ఎన్నో తెలుస్తాయి. అలా 2012 -13 ప్రాంతంలో విశాఖలో జింక్ కర్మాగారాన్ని శాశ్వతంగా మూసేసింది వేదాంత యాజమాన్యం. ఇప్పుడు గాజువాక సమీపంలోని మిందీ ప్రాంతంలో నిరుపయోగంగా ఆ వందల ఎకరాల భూములు వేదాంత సంస్థ చేతిలో ఉన్నాయి.

హిందూస్తాన్ జింక్ లో 45 % వాటాను 2003 లో 769 కోట్లకు అప్పటి వాజపేయి ప్రభుత్వం వేదాంత సంస్థకు అమ్మింది. ఇప్పుడు మార్కెట్ విలువ ప్రకారం ఆ వాటా విలువ సుమారు 40 వేల కోట్లు. అంటే దాదాపు 50 రెట్లు పెరిగింది. అంత లాభసాటి వ్యాపారం జరిగినా కూడా, ఈ ప్రైవేటీకరణ వల్ల దెబ్బతిన్న ఉద్యోగులకి మాత్రం, ఇంతవరకు న్యాయం జరగలేదు. ఇంక జరుగుతుంది అనే ఆశ కూడా వాళ్ళకి లేదు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తరువాత కూడా ఇలాంటి కథలు, వ్యధలు మనం చూడాలి, వినాలి. అది తప్పదు. ఇలాంటి ఉదాహరణలు ఈ దేశంలో ఇంకా ఎన్నో ఉంటాయి. ప్రైవేటీకరణ వల్ల లాభాలు పెరుగుతాయి, సంస్థ అభివృద్ధి అవుతుంది అంటూ ఎంతో మంది మేధావులు, ఆర్థికవేత్తలు చెప్తారు. కానీ ఉన్న ఉద్యోగుల, వారి మీద ఆధారపడిన వాళ్ళ భవిషత్తు గురించి ఎలాంటి చర్చా ఉండదు. స్టీల్ ప్లాంట్ ఎక్కడికీ వెళ్ళదు, ఇక్కడే ఉంటుంది, ఉద్యోగుల భద్రతకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అనే మాటలు ఎంత నిజాలో, ఈ హిందూస్తాన్ జింక్ ఉదాహరణ చుస్తే మనకు అర్థం అవుతుంది.

పోస్కో అనే ఒక దక్షిణ కొరియా సంస్థతో RINL (విశాఖ ఉక్కు మాతృ సంస్థ) ఒప్పందం చేసుకుంది. కానీ విచిత్రం ఏమిటంటే, ఆ ఒప్పందం వివరాలు బయటకు రాలేదు. మనకి తెలియకపోయినా పర్వాలేదు, కానీ విశాఖ ఉక్కు లో పనిచేసే కీలక ఉద్యోగులకు, వారి ఉద్యోగ సంఘాలకు కూడా ఎలాంటి సమాచారం లేదు. కానీ విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఒక దేశీయ బడా పారిశ్రామికవేత్త కూడా మూడో వాటాదారుగా ఉండబోతున్నారు. ఇంకా సంస్థ ఏమేం ఉత్పత్తి చెయ్యాలి అనే విషయం మీద కూడా వీరి పెత్తనం ఉంటుంది. అసలు ప్రభుత్వానికి నష్టదాయకమైన ఇలాంటి నిర్ణయాలు ఇంకా చాలా ఉండిఉండాలి. 2020 అక్టోబర్ లో పోస్కో సంస్థ ప్రతినిథులు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని కలిసి మాట్లాడారు. అప్పట్లో అది ఒక సాధారణ సమావేశం అనుకున్నాం కానీ, ఇలాంటి పరిణామం ఎదురవుతుంది అని ఎవ్వరు ఊహించలేదు. ఇప్పుడు మన అధికార పార్టీ, విశాఖ ఉక్కు ని కాపాడుకుంటాం అని ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ ఇప్పటిదాకా ఇన్ని వ్యవహారాలు మన ముఖ్యమంత్రిగారికి తెలియకుండా జరిగాయి అంటే ఎలా నమ్మాలి ? ఇప్పుడేమో ఒక 7000 ఎకరాలు ప్లాటులు వేసి అమ్మేసి విశాఖ ఉక్కు కష్టాలు తీర్చెయ్యాలి అని సలహాలు ఇస్తున్నారు. ఒక 2 - 3 సంవత్సరాల తరువాత మళ్లీ నష్టాలు వస్తే, మళ్లీ అమ్ముతారా ?ఇలా అమ్ముకుంటూ పోతే ఇంక విశాఖ ఉక్కు కు భూమే మిగలదు. అందువల్ల ఇలాంటి సలహాలు మాని, విశాఖ ఉక్కును లాభాల వైపు పయనించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

మేధావులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమను స్థాపిస్తామంటే ఆనాడు 64 గ్రామాల ప్రజలు 23, 792ఎకరాల భూమిని త్యాగం చేసి ఉపాధి కోసం నిర్వాసితులు ఎదురు చూస్తున్న తరుణంలో ప్రవేటీకరణ చేస్తామనీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిర్వాసితుల హృదయాలు కలచివేస్తున్నాయి అని అన్నారు. 4 దశాబ్దాలు గడిచిపోయినా ఇప్పటికి 45% మంది నిర్వాసితులకు ఉపాధి దొరికింది, మిగతా వారి భవిషత్తు ప్రశ్నార్థకం అతుందని, ప్రభుత్వ రంగంలో ప్లాంట్ విస్తరణ జరిగితే తప్ప.. ఈ కర్మాగారం పైన ఆధారపడిన 1,50,000 కుటుంబాలు భవిష్యతు రోడ్డు పాలు అవుతుందని అంటున్నారు. ఈ ప్లాంట్ రావటానికి ఆనాడు 65 మంది వారి శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు.

అసలు మన విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లో ఉండడానికి ముఖ్య కారణం సొంత గనులు లేకపోవడమే కదా. ఏటా 3472 కోట్లు నష్టాలు కేవలం సొంత గనులు లేకపోవడం వల్ల వస్తోంది. చాలా మంది మేధావులు చెప్తున్నారు, గనుల్ని వేలంపాటలో ప్రైవేట్ ఉక్కు కంపెనీలు సొంతం చేసుకుంటున్నాయి, అందులో తప్పేముంది అని. సరే, కాసేపు అది నిజమనే అనుకుందాం. మరి ఏ స్టీల్ ప్లాంట్ పెట్టారని, బ్రాహ్మణి స్టీల్స్, గాలి జనార్దన్ రెడ్డి లాంటి వాళ్ళకి గనుల్ని కేటాయించారో, అప్పుడు అధికారంలో ఉన్న వాళ్ళు, ఇప్పుడు అధికారం అనుభవిస్తున్న వాళ్ళు సమాధానం చెప్పాలి. పోనీ గనులు ఇవ్వడం కుదరదు అనుకుందాం. ఇదే విశాఖలో ఇంకో పరిష్కారమార్గం కనిపించే ఉదాహరణ కూడా ఉంది. BHPV ప్రభుత్వ రంగ సంస్థ నష్టాల్లో ఉన్నప్పుడు దాన్ని BHEL లో విలీనం చేసి, సంస్థను కాపాడారు. అలాగే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, సొంత గనులున్న SAIL (స్టీల్ అథారిటీ అఫ్ ఇండియా) లాంటి సంస్థల్లో విలీనం చేస్తే భావి తరాలకి ఎంతో మంచి జరుగుతుంది. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని, ఎంతో మంది ప్రాణ త్యాగాలకు ఒక విలువ ఉండేలా నిర్ణయం తీసుకోవాలని ఆశిద్దాం. పోరాడుదాం.

Written By
వెంకట సంజయ్
ట్విట్టర్ ఐడి : @unbroken_warmth

## గాజువాక నియోజకవర్గం మంగళ పాలెంలో జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



పెందుర్తి ( జనస్వరం ) : గాజువాక నియోజకవర్గం మంగళ పాలెంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో సిరిసపిల్ల అప్పారావు గారు మాట్లాడుతూ మనందరం కలిసికట్టుగా 2019 ఎలక్షన్ లో చేసిన తప్పులను సరిదిద్దుకొని మంగళ పాలెం లో ఓటర్స్ లో 90% జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తుకు వేసేలా కష్టపడాలని కోరడం జరిగింది. రాజేష్ గారు మాట్లాడుతూ 88 వ వార్డులో సర్వే ప్రకారం జనసేన పార్టీ గెలుస్తుంది కావున ఎక్కువ మెజార్టీ రావడానికి మనందరం కష్టపడాలని కోరడం జరిగింది. అప్పల రాజు గారు మాట్లాడుతూ మన గ్రామంలో చాలా సమస్యలున్నాయి ప్రభుత్వాలు మారాయి అధికారాలు మారారు ఎమ్మెల్యేలు మారారు టిడిపి ప్రభుత్వం గానీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గానీ మన గ్రామ అభివృద్ధికి ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని కావున ప్రజల వద్దకు ఈ సమస్యలను ఈ ప్రభుత్వ వైఫల్యాలను తీసుకుని వెళ్లి జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజల్లో బలపరిచే విధంగా మనం ప్రయత్నం చేయాలని సైనికులు కోరడం జరిగింది. కార్పొరేటర్ అభ్యర్థి శ్రీకాంత్ గారు మాట్లాడుతూ మంగళపల్లి లో జనసైనికులు ఐకమత్యాన్ని చూసినట్లయితే మీరు మిగిలి గ్రామానికి మార్గదర్శకులుగా ఉంటారని, మీ గ్రామంలో ఉన్న ఐకమత్యం అన్ని గ్రామాల్లో ఉన్నట్లైతే తప్పకుండా జనసేన పార్టీని అందరూ ఆశీర్వదిస్తారని, రాబోయే రోజుల్లో మంచి రోజులు నీ జనసేన పార్టీ అని, నేను మీ లాంటి సామాన్య జనసైనికుడి మీతో పాటు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచే దానికి నా వంతు కృషి చేస్తానని, 88 వార్డ్ జనసేన పార్టీ ని చూసి టిడిపి వైఎస్ఆర్సిపి నాయకులు భయపడుతున్నారని కావున మనమందరం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంగలపాలెంలో ఎక్కువ మెజార్టీ జనసేనకు వచ్చేలాగా కష్టపడాలని, మన గ్రామ సమస్యలు తొలగిపోవాలంటే మనందరికి జనసేన పార్టీ గెలుపే ముఖ్యమని, కావున ప్రజలందరూ దగ్గరికి ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్ష పార్టీ వైఫల్యాలను తీసుకుని వెళ్లి జనాల్లో చైతన్యం తీసుకురావాలని జనసైనికులు ఉద్దేశించి కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో హనుమంతరావు గారు ఏ వి రమణ గారు తాత బాబు గారు సురేష్ కుమార్ గారు వార్డు ముఖ్య నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## లావేరు మడ్డువలస ఫేజ్ 2 కాలువల పనులను విస్తరణ చేయాలని అధికారులకు జనసైనికుల వినతి



లావేరు ( జనస్వరం ) : ఎచ్చర్ల నియోజకవర్గం మడ్డువలస ఫేజ్ -2 కాలువల విస్తరణ పనులను లావేరు మండలం కొత్తకుంకాం, పాతకుంకాం, గుర్రాలపాలెం, అదపాక, పెద్దకొత్తపల్లి, బుడుమూరు వరకూ చేపట్టాలని ఆయా గ్రామాలకు చెందిన యువత కోరారు. ఈ మేరకు శ్రీకాకుళంలో కలెక్టర్ నివాస్ కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 వరకూ కొంత మేర సాగునీరు వచ్చేదని, ఆ తర్వాత జి సిగడాం మండలం దేవరవలసవద్ద కాలువ పూడికపోవడం వల్ల నీరు రావడం లేదన్నారు. సాగు నీరు వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రంఅందించినవారిలోఆయాగ్రామాలకు చెందిన జనపాల చంద్రశేఖర్ రావు,బార్నాల. దుర్గరావు, కాకర్ల. బాబాజీ , సీర్ర బాలకృష్ణ, దేవిరెడ్డి వీరబాబు, ముద్దడ సురేష్ ఉన్నారు.

## గాజువాక నియోజకవర్గం దువ్వాడ సెక్టర్1 నందు వీర మహిళ కమలప్రియ గారి ఆధ్వర్యంలో కార్యచరణ మీటింగ్



గాజువాక ( జనస్వరం ) : GVMC సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గాజువాక నియోజకవర్గం దువ్వాడ సెక్టర్ 1 నందు జనసేన వీరమహిళ కమలప్రియ గారి ఆధ్వర్యంలో వీర మహిళ విభాగంతో కార్యచరణ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ వబ్బిన జనార్ధన శ్రీకాంత్ సతీమణి మీనాక్షి గారు పాల్గొని రాబోయే ఎలక్షన్ లో మనమందరం కష్టపడి ప్రజల్లో మరింత చైతన్యం చేసి గాజు గ్లాస్ గుర్తు కి ఎక్కువ ఓట్లు వచ్చే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని, మనతో పాటు పక్క గ్రామాల్లో కూడా జనసేన పార్టీ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. పెందుర్తి నియోజకవర్గ వీర మహిళా విభాగం నుంచి శ్రీ పెన్నంటి పార్వతి గారు పాల్గొని జనసేన పార్టీ విజయం ప్రజలకు అవసరమని, మన అభ్యర్థి శ్రీకాంత్ గారిలో మనందరం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని చూసుకొని మహిళల చేత ఎక్కువ ఓట్లు పడేలాగా మనం కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వాడ సెక్టార్ 1 నుంచి వీర మహిళలు, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా రాజకీయాల్లోకి యువత : భీశెట్టి వసంత లక్ష్మి గోపి కృష్ణ



విశాఖపట్నం ( జనస్వరం ) : యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజకృషి మేలుకు కృషి చేయాలని ఆశించి ప్రోత్సహించే పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తాను రాజకీయాల్లోకి వచ్చి ప్రజాక్షేత్రంలో సేవ చేసేందుకు ముందుకు వచ్చానని 33వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థిని భీశెట్టి వసంత లక్ష్మి గోపి కృష్ణ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థినిగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన వసంత లక్ష్మి గోపి కృష్ణ 33 వ వార్డులో మహిళలకు బొట్టు పెట్టి తనని గెలిపించాలని కోరారు. చదువుకున్న యువతిగా వార్డు ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని అన్నారు. ఏప్రిల్ నుంచి పెరగబోయే ఇంటి పన్నులను కౌన్సిలలో అడ్డుకుంటానని అన్నారు. సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా ఉండిపోయిన 1450 సర్వే నెంబర్ భూమి రిజిస్ట్రేషన్ సమస్య తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. వార్డులో పేద పది, ఇంటర్ విద్యార్థులకు స్కాలర్ షిప్ వచ్చేలా చేస్తామని అన్నారు. యువత కోసం వ్యాయామశాల, ఆరోగ్యం కోసం యోగా ధ్యానం ఉచిత శిక్షణలు ఇచ్చేలా చూస్తామని అన్నారు.

## గ్యాస్ పేలి అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కడవకొల్లు నరేష్ కు జనసేన పార్టీ ఆర్థిక సహాయం



అవనిగడ్డ ( జనస్వరం ) : కోడూరు మండలంలో గత కొద్ది కాలం క్రితం ప్రమాదవశాత్తు గ్యాస్ పేలి రెండు కళ్ళు, కాలు కోల్పోయిన కడవ కొల్లు నరేష్ ని హాస్పటల్ నుంచి సోమవారం తన స్వగ్రామమైన కోడూరు మండల పరిధిలోని పోటు మీద గ్రామంలోని తన స్వగృహానికి తీసుకు వచ్చారు. ఇతనికి ప్రస్తుతం ఒక కన్ను పూర్తిగా తీసివేయగా మరొక కన్నుకు రెండు ఆపరేషన్లు నిర్వహించారు. అయినప్పటికీ చూపు కనిపించటం లేదు మరొక ఆపరేషన్ చేసిన యెడల కనిపించే అవకాశం ఉంటుందన్నారు వైద్యులు. ఏమీ చేయలేని దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న నరేష్ కుటుంబ సభ్యులు, ఈరోజు జనసేన పార్టీ తరుపున వెంటనే స్పందించి పోటుమీద గ్రామం వెళ్ళిన నరేష్ పలకరించి, వారి కుటుంబంకు అండగా నిలుస్తాం అనీ ఓదార్పు ఇచ్చి జనసేన పార్టీ తరుపున రాయపూడి వేణుగోపాల్ రావు గారు 5000రూపాయలు, మోదుముడి జనసైనికులు 5000 మొత్తంగా 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యటం జరిగింది. త్వరలో మరల జనసేన పార్టీ తరుపున మరికొంత ఆర్థిక సహాయం చేస్తాం అనీ కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈరోజు ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పీటీసీ అభ్యర్థి సిద్దినేని అశోక్ నాయడు గారు, మత్తి సుబ్రహ్మణ్యం, బచ్చు శివ, బచ్చు భార్గవ, చందు, పోటుమీద జనసైనికులు p. వెంకటకోటీశ్వరరావు, m. వీరబాబు, B. హరిబాబు, B. సురేందర, K. నాగబాబు, N. శివశంకర్త, B.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేతంరెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గం 4 మరియు 5 డివిజన్ల నుండి జనసేన పార్టీలో 100 మంది యువకుల చేరిక



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన సిద్ధాంతాలు,పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం పట్ల ప్రజల్లో రోజు రోజుకు విశ్వాసం బలపడుతోందని జనసేన నెల్లూరు నగర నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగర నియోజక వర్గంలోని 4 మరియు 5 డివిజన్లకు చెందిన 100మంది యువకులు కేతంరెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్, సత్యనారాయణపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని కేతంరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో.. క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యలపై పోరాడుతున్నామని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కలిగించి చైతన్య పరుస్తున్నామని అందుకే యువత జనసేన పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతోందని.. ఇప్పటి వరకు జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే అందుకు నిదర్శనం అని ఆయన అన్నారు.. జనసేనకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని ఆయన అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నియోజక వర్గంలో జనసేన జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామని, కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రజా వ్యతిరేకత బహిర్గతమవుతుందన్న భయంతోనే ఏకగ్రీవాల కోసం తాపత్రయం : బాపట్ల జనసేన నాయకులు



బాపట్ల ( జనస్వరం ) : 2021 మునిసిపాలిటీ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు ఉపసభాపతి కోన రఘుపతి గారు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు వారి విజ్ఞత లేమికి నిదర్శనం. జరిగిన పంచాయతీ ఎన్నికలలో రాష్ట్రంలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో బాపట్లలో కూడా ఎన్నికల పోటీ జరిగితే మీ పార్టీ మీద ఉన్న ప్రజా వ్యతిరేకత బయటపడుతుందేమోనన్న భయం మీచేత ఇలా మాట్లాడేలా చేసినదనిపిస్తుంది. పార్లమెంటు స్థానాలను జిల్లాలుగా ప్రకటించాలని ఇప్పటికే నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికలలో ఏకగ్రీవాల పేరుతో ప్రజలకు ఓటు ద్వారా నిబద్ధత కలిగిన నాయకులను ఎన్నుకోవడానికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును హరించి కొత్తగా తెలియచేయాల్సింది ఏమీ లేదని జనసేన అభిప్రాయపడుతుంది. బాపట్ల జిల్లాకు బాపట్లను ప్రధాన కేంద్రంగా చేయడం ఎన్నికల సమయంలోబాపట్లను జిల్లా చేసితీరుతామని హామీ ఇచ్చిన మీ నైతిక బాధ్యత అని మరచిపోయి, ఏకగ్రీవం చేయకపోతే పట్టణానికి జరగవలసిన ప్రయోజనాలు కాపాడుకోలేమన్నట్లు బెదిరింపు ధోరణిలో మీరు మాట్లాడటం గర్హనీయం. ఇదే ధోరణిలో మాట్లాడుతూ మునిసిపాలిటీ వార్డులు ఏకగ్రీవం కాని పక్షంలో భవిష్యత్తులో మీరు ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించినట్లయితే అదే ప్రజలు తదుపరి ఎన్నికలలో మీకు సమాధానం చెప్తారన్న వాస్తవాన్ని మరచిపోవద్దని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ హెచ్చరిస్తుంది. సమకాలీన రాజకీయ వ్యవస్థలో ఒక నిర్మాణాత్మక మార్పే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కల్యాణ్ గారు అందించిన స్ఫూర్తితో బాపట్ల జనసైనికులు పట్టణంలోని అన్ని వార్డులలో పోటీ చేస్తారని బాపట్ల జనసేన పార్టీ స్పష్టం చేస్తుంది!

స్థానిక ఎన్నికలలో జనసేన ప్రభంజనం తెలికగ రాలేదన్నది అందరికీ అర్థమైన వాస్తవం! దీని వెనుక మన జనసేన పార్టీ సిద్ధాంతాలు బలంగా నమ్మి, జనసేనాని పవన్ కల్యాణ్ గారి ఆశయసాధనకు నిస్వార్థంగా కృషిచేసిన జనసైనికులే కీలకం! ఈ స్ఫూర్తితో మరింత మంది ధైర్యంగ, నిస్వార్ధంగ ముందడుగు వేస్తే మనం కలలుగన్న మార్పు త్వరలోనే సాధించవచ్చు! జనసేన విజయ పతాకను ఎగరవేసిన తోటి జనసైనికులు ఇచ్చిన స్ఫూర్తితో మన నియోజకవర్గంలో కూడా జనసైనికులు రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని, జనసేనను గెలిపించుకునే దిశగా కృషి చేయాలని కోరుతున్నాము అని అన్నారు.

## ఏప్రిల్ నెలలో జనసేన కమిటీలు : కొత్తపేట సభలో PAC ఛైర్మెన్ శ్రీ నాదెండ్ల మనోహర్



కొత్తపేట ( జనస్వరం ) : ఏప్రిల్ నెలలో జనసేన పార్టీ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు జనసేన రాష్ట్ర వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా కొత్తపేటలో బండారు బుల్లి సత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో కొత్తపేట నియోజకవర్గం జనసేనాని బండారు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాదెండ్ల మనోహర్ ముందుగా ఇటీవల ఆలమూరు వార్డు మెంబరుగా అఖండ మెజార్టీతో విజయం సాధించి అకస్మిక మృతి చెందిన నరాల నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో గ్రామ, మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి తెలిపినట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమం కొత్తపేటలో జరిగినందుకు కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావును అభినందించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ రైతు సమస్యలపై అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వం పొందిన రాష్ట్రంలో మొదటి కిట్టును ఆలమూరు మండలంలో ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన జనసేన వీరమహిళ తోట భవాని వెంకటేశ్వర్లుకు కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎంత బయపెట్టిన బెదిరించినా కరోనాకే భయపడని జనసైనికులు జగన్మోహన్ రెడ్డికి భయపడతారా అని మాట్లాడుతుండగా ఒక్కసారిగా జనసైనికులు చప్పట్లతో మారుమోగాయి. సామాన్య ప్రజల కోసం ఏ రాజకీయ నాయకుడు ఆలోచించడం లేదని వారు వారి కుటుంబ సభ్యులు బంధువులు కోసమే ఆలోచిస్తున్నారని, ఇటువంటి సమయంలో కార్యకర్తల కోసం పవన్ కళ్యాణ్ గారు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టి జనసేన కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఒక ఉద్యోగిని, ఇన్సూరెన్స్ కు సంబంధించిన మరో ఉద్యోగిని నియమించారని ఇలా చేసిన నాయకుడు ఎవరూ లేరని తెలిపారు. ఈ జిల్లాకు రాకముందు కేవలం రైతు సమస్యలపైనే అసెంబ్లీ ముట్టడి చేయాలనుకున్నామని ఈ రోడ్లు చూసిన తర్వాత రోడ్లపై కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు. ఇసుక విధానం గ్రామ వాలంటీర్లు గ్రామ సచివాలయాలు పై పలు విమర్శలు చేశారు. జనసేన జెఎసి సభ్యులు కందుల దుర్గేష్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ఎన్ని ప్రలోభాలు పెట్టినా ఎంత మద్యం ధనం ఖర్చుపెట్టినా ప్రలోభాలకు లొంగక జనసైనికులు పలుచోట్ల గెలుపొందారని కాబోయే మున్సిపల్,ఎంపిటిసి,జడ్పిటిసిఎన్నికల్లోమరింత విజయంతో ముందుకు జనసేన వెళుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సలాది జయప్రకాశ్ నారాయణ (జేపీ), పినపల్ల సర్పంచ్ సంగీత సుభాష్, నామాల సుబ్బారావు, దేశాబతుల సత్యనారాయణ, నాగిరెడ్డి మహేష్, అమ్మిరాజు, తాళ్ల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ప్రవేటీకరణ ద్వారా ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయొద్దు : జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : ఉక్కు ప్రవేటీకరణకు కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ జనసేన పార్టీ గాజువాక ఇంచార్జ్ & PAC సభ్యులు కోన తాతారావు గారి ఆధ్వర్యంలో ఉక్కు BC GATE ముఖద్వారం వద్ద నిరసన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివ శంకర్ గారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోరాట స్ఫూర్తితో పరిశ్రమను పరిరక్షించుకోటానికి ముందుకు సాగాలని, దేశంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో నడుస్తున్న స్టీల్ ప్లాంట్ లలో సొంతగనులు లేని ఏకైక స్టీల్ ప్లాంట్ ఇదేనని, ఐరన్ఓర్, కోల్ వంటి ముడి పదార్ధాలను బయట మార్కెట్లలో కొనుక్కోవటం వలన నష్టాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో సొంతగనులు కేటాయించి ప్రభుత్వ రంగంలో నడపవలసిందిపోయి నష్టాల పేరుతో ప్రవేటీకరణ చేయటం, ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నడి బజారులో అమ్మేస్తాం అంటే జనసేన చూస్తూ ఊరుకోదు అని అన్నారు. ఈ ఉద్యమాన్ని మా పార్టీ తరుపున PAC సభ్యులు& నియోజకవర్గం ఇంచార్జ్ కోన తాతారావు గారు పూర్తిస్థాయిలో ముందుండి నడిపిస్తారు అని అన్నారు. అధ్యక్షత వహించిన కోన తాతారావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమను స్థాపిస్తామంటే 64 గ్రామాల ప్రజలు 23, 792ఎకరాల భూమిని త్యాగం చేసి ఉపాధి కోసం నిర్వాసితులు ఎదురు చూస్తున్న తరుణంలో ప్రవేటీకరణ చేస్తామనీ కేంద్ర ప్రభు.త్వం తీసుకున్న నిర్ణయం నిర్వాసితుల హృదయాలు కలచివేస్తున్నాయి అని అన్నారు. 4 దశాబ్దాలు గడిచిపోయినా ఇప్పటికి 45% మంది నిర్వాసితులకు ఉపాధి దొరికింది, మిగతా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకం అతుందని, ప్రభుత్వ రంగంలో ప్లాంట్ విస్తరణ జరిగితే తప్ప .. ఈ కర్మాగారం పైన ఆధారపడిన 1,50,000 కుటుంబాలు భవిష్యతు రోడ్డు పాలు అవుతుందని అన్నారు.. CM జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాసి ప్రజలని మభ్యపెట్టడం మానేసి, చిత్తశుద్ధితో అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానంతో కేంద్రంపై ఒత్తిడి తేవటం ద్వారా మీ భాధ్యతను నిర్వర్తించండి. లేకపోతే ఈ ప్లాంట్ రావటానికి ఆనాడు 65 మంది వారి శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం గుర్తు తెచ్చుకొని మీరు కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి జనసైనికులతో జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్ గారు ఆత్మీయ సమావేశం



కడప ( జనస్వరం ) : కడప జిల్లా రాయచోటి నియోజకవర్గం నుంచి జనసైనికులు పార్టీ బలోపేతం కోసం దాదాపు 80 మంది జనసైనికులు కలిసి రాయచోటిలో జరిగే పార్టీ పరిస్థితి గురించి అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ పరిస్థితి గురించి వివరించారు. అలాగే కమిటీలు వేయాలని రాయచోటి జనసైనికులు కోరారు. ముఖ్యంగా రాయచోటి నియోజకవర్గానికి రావాలని కోరారు. దానికి శ్రీ హరిప్రసాద్ గారు మాట్లాడుతూ పార్టీ కోసం కలిసి మెలిసి పని చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు , పార్టీ సిద్ధాంతాలు ముందుకు తీసుకెళ్తూ పని చేయాలని తెలియజేశారు. త్వరలో రాయచోటి నియోజకవర్గానికి వస్తానని హామీ ఇచ్చారు. పార్టీకి బలం జనసైనికులే అని అన్నారు. పార్టీ కోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.

## కాగుపాడు, రావులపర్రు గ్రామంలో శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు



తాడేపల్లి గూడెం ( జనస్వరం ) : పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, కాగుపాడు మరియు రావులపర్రు గ్రామం నుండి సుమారు 150 మంది జనసేనపార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించిన ఉభయగోదావరి జిల్లాల పార్లమెంటరీ కమిటీ సభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### పంచాయితీ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయకేతనం

రాష్ట్ర ప్రభుత్వాలను దాటి ప్రజలకు చేరినట్లు, సత్ఫలితాలు వచ్చినట్లు ఎక్కడా కనిపించ లేదు. దీనంతటికి ప్రధాన కారణం పల్లెలపై పెత్తనం ఒకటి రెండు వర్గాల గుప్పెట్లో ఉండటం, ఇంకా సూక్ష్మంగా చెప్పాలంటే కొద్దిపాటి కుటుంబాల అధిపత్యంలో గ్రామాలు నలిగిపోవడమే.

**జనసైనికులు లేని గ్రామం లేదు :**

పోరాట యాత్ర సమయంలో రాష్ట్రంలోని దాదాపు అన్ని గ్రామాల్లో పర్యటించాను. ప్రతీ గ్రామంలో జనసైనికులను, చూశాను. జనసేన పార్టీలో నాయకులు ఎంతమంది ఉన్నారో తెలియదు గానీ, రాష్ట్రంలో జనసైనికులు లేని గ్రామం అయితే లేదు. పంచాయతీ ఎన్నికలు వచ్చినప్పుడు ఆదర్శ భావాలు కలిగి, నిస్వార్ధంగా పనిచేసే యువతను పంచాయతీ పోరులో నిలబెడితే బాగుంటుంది అనుకునేవాడిని. నియోజకవర్గాల్లో జరిగే పోరు కంటే గ్రామాల్లో జరిగే పోరు చాలా కష్ట సాధ్యమైనది. పార్టీల పరంగా ఊరే రెండుగా విడిపోవడం చూస్తుంటాం. అలాంటి పరిస్థితుల్లో జనసైనికులు ఎంత వరకు నిలబడగలరు? ఒత్తిడిని ఎంత వరకు తట్టుకోగలరు? నేను కోరుకునే మార్పు సాధ్యపడుతుందా? అనుకునే వాడిని. మరోవైపు కొత్త పార్టీ వేళ్ళూనుకోవడం ఎంత సమయం పడుతుందనే ఆలోచనలో ఉండేవాడిని కానీ, నా వంతు ప్రయత్నం నేను చేసేవాడిని.

2008లో కామన్ మ్యాన్ ప్రొటక్షన్ ఫోర్స్ ప్రారంభించినప్పుడు... కొత్త నాయకత్వం రావాలి, అది కూడా గ్రామ స్థాయి నుంచి రావాలని అనుకున్నాం. ఈస్ట్రన్ యూరప్ తరహాలో వెల్వెట్ రివల్యూషన్ జరగాలి, యువత, ఆడపడుచుల వల్లే అది సాధ్యమవుతుందని చాలా గాఢంగా నమ్మాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత పంచాయతీ ఎన్నికలు రావడం, నాలుగు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించడంతో ముందుకు వెళ్లాం. పంచాయతీ ఎన్నికల్లో మొత్తం నాలుగు దశల్లో 1209 సర్పంచ్, 1776 ఉప సర్పంచ్, 4456 వార్డుల్లో జనసేన భావజాలం, మద్దతు కలిగిన వారు గెలుపొందటం చాలా సంతోషానిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 65 శాతం పంచాయతీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాం. ఉభయగోదావరి జిల్లాల్లో 80 శాతం 'పంచాయతీలు, కృష్ణా - గుంటూరు జిల్లాల్లో 71 శాతం పంచాయతీయల్లో ద్వితీయ స్థానంలో నిలిచాం. చాలా మంది అభ్యర్థులు విజయం ముంగిట 10 నుంచి వంద ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. మొత్తం మీద 27 శాతం ఓటింగును జనసేన పొందింది. ఉభయగోదావరి జిల్లాల్లో 36 శాతం, కృష్ణా - గుంటూరు జిల్లాల్లో 32 శాతం ఓట్లను జనసేన కైవశం చేసుకుంది. ఈ విజయం చాలా తృప్తినిచ్చింది. నేను చెబుతున్న గణంకాలు చాలా కన్సర్వేటివ్ గా చెబుతున్న గణంకాలు. ఈ విజయానికి ముఖ్య కారకులు మబ్బుల్లో పరిగెత్తే పిడుగుల్లాంటి జనసైనికులు, కుల రాజకీయాలకు, అవినీతి అక్రమాలకు ఎదురొడ్డి పోరాడిన ఆడపడుచులు, వీరమహిళల విజయం ఇది. డబ్బుతో రాజకీయం కాకుండా ఆశయాలతో ముందుకు వెళ్లాలనుకునే అభ్యుదయవాదుల విజయం ఇది. ఒక్క రూపాయి కూడా పంచకుండా, దార్జన్యాలకు దిగకుండా ఎన్నికల బరిలో జనసైనికులు బలంగా నిలిచారు వాళ్లపై దాడులు జరుగుతున్నా, అధికార మదంతో అధికార పక్షం వాళ్ళు తలలు పగలగొట్టినా... రక్తసిక్తం చేసినా, కుట్లు వేయించుకొని మరి ఎన్నికల్లో జనసైనికులు చాలా ధైర్యంగా నిలబడ్డారు. దానికి దమ్మాలపాడు గ్రామమే నిదర్శనం. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో జనసేనకు దక్కిన ఈ విజయం వ్యవస్థలో వస్తున్న మార్పుకు ఓ గొప్ప సంకేతం. సామాన్యులు అసామాన్య రీతిలో గెలవడం, ఎన్ని అవాంతరాలు కలిగించినా నిలబడిన వారికి, పోటాపోటీగా పోరాడి కొద్ది తేడాతో ఓటమిపాలైన వారికి, ఇంతటి పోరులో గెలిచిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నానని పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

### పీఠం కదులుతుందన్న భయంతోనే జనసేనపై దాడులు

చాలా రకాలుగా బెదిరించడం, దుర్భాషలాడటం, సభ్య సమాజం తలదించుకునేలా బూతులు తిట్టడం, పైగా వ్యక్తిగతంగా నన్ను దూషించడం అనేది ఆయనకు రివాజుగా మారిపోయింది. నిన్న జరిగింది కూడా దాంట్లో భాగమే.

కింద పీఠం కదులుతున్నప్పుడు భయమేస్తుంది. ఆ భయం నుంచి వచ్చే మాటలే అవి. స్థానిక భీమవరం వైసీపీ ఎమ్మెల్యే ఒక ఆకురౌడీ, స్థానిక కోపరేటివ్ బ్యాంకును దోచేసిన వ్యక్తి. చిన్నా చితకా వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు, స్కూలు టీచర్లు, మధ్య తరగతి వారు తమ కష్టార్జితాన్ని కోపరేటివ్ బ్యాంకులో దాచుకుంటే... వాళ్ల కష్టాన్ని దోచేసిన వ్యక్తి అతను. ఆయన ఇలా కాకుండా ఇంకెలా ప్రవర్తిస్తాడు. ఒక ఆకు రౌడీ, బ్యాంకును దోచేసిన వ్యక్తి వేరేలా ప్రవర్తిస్తాడని మనం ఆశించకూడదు. దీనికి ఎలా సమాధానం చెప్పాలో మాకు బాగా తెలుసు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతతోగానీ ఉండకపోతే దానిని ఎలా ఎదుర్కోవాలో బలంగా తెలిసినవాడిని.... మరిచిపోకండి. ప్రజాస్వామ్య పద్ధతిలో మీ పరిధిలో మీరు ఉండండి. మా వాళ్లు ఏవైనా తప్పులు చేస్తే సరిదిద్దుకుంటాం. దాడులు చేసి ఇళ్ల మీదకు వస్తే మాత్రం చూస్తూ కూర్చొనే వ్యక్తులం మాత్రం కాదు. ఒళ్లు దగ్గర పెట్టుకొని ఉండండి.

డి.జి.పి. గౌతమ్ సవాంగ్ గారికి వ్యక్తిగతంగా తెలియజేస్తున్నాను... భీమవరంలో శాంతిభద్రతలు గతంలో కూడా అదుపు తప్పాయి. అలాంటి పరిస్థితులు మరలా ఉత్పన్నం కాకుండా ఉండాలంటే ప్రభుత్వానికి చెప్పి స్థానిక ఎమ్మెల్యే ఆగడాలను కట్టి పెట్టాల్సిందే. ఆయన దూకుడుకు కళ్లెం వేయకపోతే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంది. ఆ తరువాత దయచేసి మమ్మల్ని ఏమీ అనకండి. ఈ చెంప మీద కొడితే ఇంకో చెంప చూపించే సంయమనం మాకు లేదు. మేము ఎవరి జోలికీ వెళ్లం. ప్రజలకు సేవ చేసే వాళ్లం. మా మీద దాడులు చేస్తే చూస్తూ చేతులు కట్టుకొని కూర్చొనే వాళ్లం మాత్రం కాదు. అలాగే సవాంగ్ గారికి చెబుతున్నాను... భీమవరం వైసీపీ ఎమ్మెల్యే.. దళిత మహిళ మీద, దళితుల మీద ఎస్సీ, ఎస్టీ , అట్రాసిటీ కేసులు పెట్టించమని ఒత్తిడి చేస్తున్నారు. దయచేసి ఆయన ఒత్తిడికి లోను కావొద్దని తెలియజేస్తున్నాను. మీరు కనుక ఒత్తిళ్లకు తలొగ్గి మా వాళ్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు అక్రమంగా బనాయిస్తే మటుకు నేనే స్వయంగా మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాను. అంబేద్కర్ గారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును తీసుకొచ్చింది దళితులకు రక్షణ కల్పించడానికి గానీ, శిక్షించడానికి కాదు. ఎస్సీ, ఎస్టీ అట్రాసికి యాక్టును అన్ని ప్రభుత్వాలు దుర్వినియోగం చేశాయి. దళితులను రక్షించే చట్టాన్నే దళితులపై ఉపయోగించే స్థాయికి వైసీపీ ప్రభుత్వం దిగజారింది. భీమవరం నియోజవర్గం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో ఇదే జరుగుతోంది. దాదాపు 12 మంది పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టాలని ఒత్తిళ్లు వస్తున్నాయి. ఆ ఒత్తిళ్లకు పోలీసు శాఖ లొంగకూడదు.

అలాగే నాపై వ్యక్తిగతంగా దూషణలకు దిగినా, గత కొన్ని సంవత్సరాలుగా దూషిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే భాషపై జనసైనికులు చాలా ఆగ్రహావేశాలకు గురవుతున్నారు. మీరు ఆగ్రహావేశాలకు లోనుకావొద్దు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొనే అంశం ఇది... ఆవేశాలకు లోనయ్యేది కాదు. మీకు ఒకటే మాట చెబుతున్నాను. మనం రోడ్డు మీద వెళ్లేటప్పుడు కొన్ని కుక్కలు అరుస్తాయి. కొన్ని పిచ్చి కుక్కలు కరుస్తాయి. పిచ్చి కుక్క కరిచింది కదా అని దానిని మనం తిరిగి కరవం కదా? మనం ఏం చేస్తాం. మున్సిపాలిటి వ్యాన్ వచ్చే వరకు వెయిట్ చేసి పిచ్చి కుక్కను మున్సిపాలిటి వ్యాన్ లో పడేస్తాం. అందరికీ మాట ఇస్తున్నాను మున్సిపాలిటి వ్యాన్ వస్తుంది. పిచ్చి కుక్కను పట్టుకెళ్లిపోతుంది. అప్పటి వరకు దయచేసి సంయమనం పాటించండి అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

### రాజకీయాల్లో ఉండాలంటే ధైర్యం కావాలి

ఏ ఆశయాల కోసమైతే ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందో... ఆ ఆశయాల కోసం జనసేన పార్టీ తనవంతు కృషి చేస్తోందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతం జన్మనిస్తే... తెలంగాణ ప్రాంతం పునర్జన్మ ఇచ్చిందని ఇలాంటి ప్రాంతంలో ఎలాంటి సామాజిక చైతన్యం ఉండాలో ఆ దిశగా కృషి చేస్తామని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 14లోపే రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా తొలి అడుగు వేద్దామన్నారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ లో వీర మహిళ తెలంగాణ విభాగంతో సమావేశమయ్యారు. తెలంగాణలో పార్టీ బలోపేతంపై చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... " తెలంగాణ సిరిసంపదల నేల. న్యాయం కోసం గళమెత్తే నేల. అన్యాయంపై చిందుతొక్కే నేల. ఈ నేల అంటే నాకు చాలా ప్రేమ. నాలో రాజకీయ చైతన్యం నింపి, ధైర్యాన్ని ఇచ్చిన నేల. 2009 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ ఇలా రాష్ట్రంలోని నలుమూలలు తిరిగాను. ఆ అనుభవాలు చాలా గాఢమైనవి. జనసేన పార్టీ పురుడు పోసుకుంది తెలంగాణ గడ్డ మీదే. తెలంగాణలో నా బలమేంటో నాకు బాగా తెలుసు కాబట్టే బాధ్యతగా ఉంటాను. తెలంగాణ యువత, ఆడపడుచుల్లో చాలా బలమైన భావోద్వేగం ఉంటుంది. పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చాలా మంది బలిదానాలు చేశారు. వారి బలిదానాలను గౌరవించి , అప్పటి ప్రత్యేక రాజకీయ పరిస్థితుల వల్ల పార్టీ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లలేకపోయాను తప్ప బాధ్యత తీసుకోలేక కాదు.

రాజకీయ పార్టీ పెట్టి 420 గాళ్ల చేత, పచ్చి బూతులు మాట్లాడే నీతిలేనివాళ్ళ తో తిట్టించుకోవాల్సిన అవసరం లేదు. భావి తరాల భవిష్యత్తు కోసం సామాజిక బాధ్యతతో జనసేన పార్టీ పెట్టాను. జనసేన పార్టీ అంకురార్పణకు తెలంగాణలోనే బీజం పడింది. తమ్ముడు సినిమా 100 రోజుల ఫంక్షన్ వద్దు. ఆ డబ్బుతో ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న నల్గొండ జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలనుకున్నాను. అయితే అక్కడ స్థానిక ప్రజాప్రతినిధులు అడ్డుపడ్డారు. ఒక మంచి పని చేయడానికి కూడా ఇన్ని అడ్డంకులా అనిపించింది. ప్రజలకు మంచి చేయాలంటే ఎన్జీవో సరిపోదు. కచ్చితంగా రాజకీయ పార్టీ అవసరం ఉందని ఆ రోజే అనిపించింది. ఓట్లు పడినా పడకపోయినా ప్రజలకు మంచి జరిగే ఒక బలమైన రాజకీయ పార్టీ ఉంటే తప్ప ఈ సమస్యను ఎదుర్కోలేమని అనిపించింది.

రౌడీయిజం, దౌర్జన్యం చేసేవాళ్లే తప్ప .. మధ్య తరగతి మనుషులు, చదువుకొని స్వశక్తితో పైకెదిగిన వ్యక్తులను రాజకీయాల్లోకి రానివ్వకుండా చేశారు. దానివల్ల ఈ రోజున డబ్బిస్తేగానీ ఓటు పడని పరిస్థితికి దేశం వచ్చేసింది. ఇలాంటి పరిస్థితులు సమాజానికి మంచిది కాదు. రాజకీయాల్లోకి రావాలంటే వేలకోట్లు, వారసత్వం అవసరం లేదు. రబ్బరు చెప్పులు వేసుకునే వ్యక్తులు కూడా రాజకీయాలు చేయాలనే దృఢ సంకల్పంతో నా వంతు కృషి నేను చేయాలనే కామన్ మ్యాన్ ప్రొటక్షన్ ఫోర్స్ ను 2008లో ఏర్పాటు చేశాను. అదే ఇవాళ ఎన్నో ఎదురుదెబ్బలు ఎదుర్కొని జనసేనగా రూపాంతరం చెందింది. ఒక రబ్బరు చెప్పులు వేసుకునే వ్యక్తి, ఒక నిండు గర్భిణి, గుడిసెల్లో బతికే వ్యక్తులు ఇవాళ సర్పంచులుగా గెలవడానికి కారణం అదే. ( మిగతా పూర్తిగా చదవాలి అనుకుంటే వెబ్సైట్ నందు చదవండి. )

## జనసైనిక్ పంచ్

### జనసైనికుడు

» గ్రంధి శ్రీనివాస్ గారు...

మీ బాధను అర్థం చేసుకోగలము. 200 కోట్లు ఖర్చు పెట్టి 36% ఓట్లు తెచ్చుకున్నారు. కానీ జనసేన #ZeroBudgetPolitics 32 % శాతం ఓట్లు సాధించింది.

మళ్ళీ సారి గెలవాలంటే 400 కోట్లు ఖర్చు పెట్టాలని భయపడుతున్నారు. ఇంత ఖర్చు పెట్టినా తిరిగి సంపాదించుకోలేదన్న బాధ.

janaswaramNEWS 9642067900

గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబానికి జనసేన పార్టీ తరుపున నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం




పెందుర్తి ( జనస్వరం ) : పెందుర్తి నియోజకవర్గం GVMC ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న సందర్భంలో లోకల్ గా ఉన్న యువకులు కొన్ని నెలల నుంచి ఆరోగ్య సమస్యలతో కుటుంబాలు జీవనం సాగించడానికి చాలా ఇబ్బంది గురవుతున్నారని జనసేన పార్టీ కార్పొరేట్ అభ్యర్థి శ్రీ వబ్బిన జనార్ధన శ్రీకాంత్ గారు దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చుక్క ముత్యాలరావు మరియు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు ఇస్తూ సంబంధిత డాక్టర్ వాళ్ళతో మాట్లాడి వ్యాధి నుంచి ఉపశమనం చేకూర్చేలాగా వైద్యం అందించాలని కోరడం జరిగింది. నోట్ల రాంబాబు అనే వ్యక్తి గత కొన్ని నెలలు నుంచి టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ కుటుంబం జీవనం కష్టంగా ఉందని వివరించగా వారికి నిత్యావసర సరుకులు అందించడం జరిగింది, రవణమ్మ అనే వృద్ధురాలికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయడంవల్ల చాలా ఇబ్బందుల్లో ఉందని తెలుసుకొని వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు తో పాటు కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు సునీల్, ప్రసాద్ నరవ జనసైనికులు శ్రీను, శ్యాము, కిరణ్ జనసైనికులు పాల్గొన్నారు.

## నెల్లూరు పట్టణ 1 వ డివిజన్ యువత జనసేన పార్టీలోకి చేరిక



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు రూరల్ ఇంచార్జ్ మనుక్రాంత్ గారి తరపున నెల్లూరు సిటీ నుండి 1వ డివిజన్ నుండి జనసేన నాయకులు గునుకుషోర్, సుజయ్బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరిన సాయిరెడ్డి యువత... జనసేన నాయకులు మాట్లాడుతూ డబ్బు ఖర్చు పెట్టకుండా ఒత్తిడులకు గురి చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా జనసేన పార్టీ స్వచ్ఛందంగా బలపడుతుంది అన్నారు. స్థానిక ఎన్నికలలో జనసేన బలపరిచిన అభ్యర్థులు 27 శాతం పోలింగ్ నమోదు చేయడమే దీనికి నిదర్శనమన్నారు. ఒకటవ డివిజన్ నుంచి స్వచ్ఛందంగా మేము జనసేన పార్టీ తరఫున పని చేస్తాం జనసేన తరపున జరిగే కార్యక్రమాల్లో పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రయాణిస్తాము రావడం ఆనందంగా ఉందన్నారు. పోటీ చేసే వ్యక్తిని జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తాం అంటూ ముందుకు వచ్చిన సాయి రెడ్డి మరియు మిత్రులకు అభినందనలు తెలియజేసారు.ఇదే విధంగా ప్రతి డివిజన్ నుంచి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జరగబోయే జనసేన పార్టీ మద్దతుదారులు కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వచ్ఛందంగా పార్టీని బలోపేతం చేయాలని కిషోర్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాసు స్టికర్స్ ను సుజయ్ బాబు చేతులమీదుగా ప్రారంభించి నగరం లో జనసేన మద్దతు దారుల బైక్ లపై అతికించి గాజు గ్లాసు గుర్తును ప్రజలలోకి తీసుకువెళ్తాం అని తెలిపారు.

## మైసూర్ వారిపల్లి పంచాయతీ గెలిచిన జనసేన సర్పంచ్ కారుమంచి సంయుక్త గారికి సన్మానం చేసిన జనసేన , బీజేపీ జనసేన నాయకులు



రైల్వే కోడూరు ( జనస్వరం ) : రైల్వేకోడూరు మండలంలోని మైసూర్ వారిపల్లి పంచాయతీ జనసేన పార్టీ బలపరిచి సర్పంచ్ గా గెలిచిన శ్రీ కారుమంచి సంయుక్త గారికి జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు ఆధ్వర్యంలో నేడు ఘనంగా సన్మానం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో పట్టుదలతో మైసూర్ వారిపల్లె గ్రామస్తులు సాధించుకున్న ఈ విజయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారు అన్నారు. జనసేన పార్టీ సర్పంచ్ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని అందుకు కావలసిన జనసేనపార్టీ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. సర్పంచ్ గా గెలిపించడానికి సహకరించిన మైసూరువారిపల్లె జనసేన క్యాడర్ ను అలాగే ఓటర్లందరికీ అభినందనలు తెలపడం జరిగింది. అన్ని విధాలా తాను అండగా నిలబడతానని ఓటర్లు నమ్మకంతో గెలిపించినందుకు వారి నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ ZPTC జనసేన పార్టీ అభ్యర్థి ఉయ్యాల మధులత, అనంత రాయలు రఘుపతి సుబ్రహ్మణ్యం, చలపతి గౌరీ శంకర్ వెంకటేష్ మొదలగు జనసేన పార్టీ కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తోటవాడ గ్రామంలో ఇల్లు దగ్ధం, బాధితులని పరామర్శించి ఆర్థిక చేయూతనిచ్చిన జనసేన నాయకులు



ఆముదాలవలస ( జనస్వరం ) : తోటవాడ గ్రామంలో నిన్న మద్యాహ్నం షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇల్లు దగ్ధం అయ్యింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సురక్షితంగా కుటుంబం వాళ్ళందరూ ఉన్నారు. కానీ ఆ కుటుంబం దాచుకున్న నగదు మరియు 100 కేజీ లకు పైగా బియ్యం కాలిపోయింది. ఇంకా చాలా వస్తువులు కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ శ్రీ కొత్తకోట నాగేంద్ర గారి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి వెళ్లి వాళ్ళతో జరిగిన విషయం క్లుప్తంగా తెలుసుకొని వాళ్ళకి అన్ని విధాలుగా అండగా ఉంటాం అని భరోసా ఇచ్చి అలాగే నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు మరియు నగదు అందచెయ్యడం జరిగింది. ప్రభుత్వం దీనిపై స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి అని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల బస్ షెల్టర్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను విన్నవించిన జనసేన నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారు



ఎచ్చర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల మండలాల్లో ఉన్న విద్యార్థుల బస్ షెల్టర్ సమస్యల గురించి జనసేన నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శాంతియుతంగా ధర్నా చేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లిన నియోజకవర్గ నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి ఉన్న సమస్యను క్లుప్తంగా వివరించి త్వరితగతిన పనులు మొదలుపెట్టి ఆ సమస్యను పరిష్కరించాలని సవినయంగా కోరారు. సమస్యపైన స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే దీనిపైన పనులు మొదలు పెట్టి వారం రోజుల్లో మీకు ఒక పరిష్కారాన్ని తీసుకు వస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అభ్యర్థి అయిన దుర్గా ప్రసాద్ గారు, భగత్సింగ్ స్టూడెంట్ యూనియన్ లీడర్ బాబాజీ గారు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl